క్లుప్తంగా

బీఎస్‌పురంలో చేయూత అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న మహిళా సంఘాల సభ్యులు

మందస: భైరిసారంగపురంలో వైఎస్సార్ చేయూత అవగాహనా ర్యాలీని శనివారం నిర్వహించారు. సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆధ్వర్యంలో స్వయంశక్తి సంఘాల మహిళలు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఏపీఎం మాట్లాడుతూ.. చేయూత పథకంతో పలు కుటుంబాలు ఆర్థికంగా బలపడ్డాయన్నారు. చేయూత నిధులను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ లక్ష్యాలకు సార్థకత తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వీవోఏలు రాణి, పుణ్యవతి పాల్గొన్నారు.

మొక్కలను పరిరక్షించాలి



మొక్కను నాటుతున్న గ్రీన్ ఆర్మీ సభ్యులు

పలాస: ప్రతిఒక్కరు విరివిగా మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని పలాస మండల వైద్యాధికారి కె.సునీల్‌కుమార్ అన్నారు. లొత్తూరు గిరిజన గ్రామంలో గ్రీన్‌ఆర్మీ ఆధ్వర్యంలో శనివారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు పాటుపడాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాలరావు, ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు, స్థానిక సర్పంచ్ సవర పద్మ, ఎంపీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, పంచాయతీ కార్యదర్శి రూపేంద్రరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు



క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పలాస: బొడ్డపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చడం ద్వారా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎం.రోహిత్, జె.భరత్, వి.వినయ్, క్రికెట్ పోటీలకు ఆర్.సరయు, ఆర్.సాహిల్ ఎంపికయ్యారు. వీరిని పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎ.వీర్రాజు, పీడీ సి.హెచ్.ఆర్.రామ్‌జీ, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

నేడు వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం

వజ్రపుకొత్తూరు రూరల్/కాశీబుగ్గ/మందస: కాశీబుగ్గలోని ప్రగతి భవన్‌లో ఆదివారం ఉదయం 9 గంటలకు మంత్రి సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించనున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పార్టీ వజ్రపుకొత్తూరు మండల అధ్యక్షుడు పి.గురయ్యానాయుడు,మందస మండల పార్టీ అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కన్వీనర్లు, గృహసారథులు, శక్తి కో ఆర్డినేటర్లు, సోషల్ మీడియా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

వైద్యసేవలపై ఆరా

టెక్కలి: టెక్కలిలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని సబ్ కలెక్టర్ నూరుల్ కమార్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ విభాగాలను పరిశీలించారు. వైద్య సేవలు, వైద్యుల వివరాలు, ఇతరత్రా ప్రత్యేక వైద్య సదుపాయాల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన వైద్య పరీక్షలు చేసుకున్నారు. సూపరింటెండెంట్ సూర్యారావు, వైద్యులు మహరాజ్, రాజేష్ ఉన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలి

టెక్కలి: కేంద్ర ప్రభుత్వం చట్టం చేసిన మహిళా రిజర్వేషన్ బిల్లును తాత్సారం లేకుండా తక్షణమే అమలు చేయాలని మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షుడు జి.వి.రెడ్డి మాస్టారు శనివారం ఓ ప్రకటనలో కోరారు. రానున్న 2024 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

కాశీబుగ్గ: మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు వీరాభిమాని నందిగాం మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన పాట్నూరు భాస్కరరావు ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి రూ.25 వేల సాయం అందించారు. అల్లు వెంకటరమణ, దవళ ఆనందరావు, జోగ కృష్ణారావుల చేతులమీదుగా మృతుడి భార్య పాట్నూరు ఉత్తరమ్మ, కుమారుడు సురేష్, కుమార్తె సుధారాణిలకు ఈ మొత్తాన్ని మంత్రి స్వగృహంలో అందించారు. ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

ఊరూరా సురక్ష
ఆరోగ్యానికి భరోసా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ఊరూరా నిర్వహిస్తున్న సురక్ష వైద్య శిబిరాలతో తమకు ఆరోగ్య భరోసా చేకూరిందని జనం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో శనివారం వైద్య శిబిరాలను నిర్వహించారు. వైద్యులు రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. కొంతమందిని ఆస్పత్రులకు రిఫర్ చేశారు. కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ.. ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



కంచిలి: గోకర్ణపురంలో వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలు



టెక్కలిలో పౌష్టికాహార ప్రదర్శన తిలకిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, సర్పంచ్ సుజాత తదితరులు



కోటబొమ్మాళి: చిట్టివలసలో వైద్య సేవలను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకట రమణారావు



నందిగాం:ఫైలాడలో కేస్ షీట్ చూపిస్తున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



ఇచ్ఛాపురం రూరల్: కేధారిపురంలో కంటి పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



సోంపేట: పాత్రకొండలో నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యులు



సంతబొమ్మాళి: మర్రిపాడులో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న దువ్వాడ వాణి, కిల్లి కృపారాణి



మందస: కొత్తపల్లిలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



టెక్కలి గ్రామ సచివాలయం-1లో మందుల వివరాలు తెలుసుకుంటున్న వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, ఎంపీపీ సరోజనమ్మ, మాజీ ఎంపీపీ రాఘవరావు



వజ్రపుకొత్తూరు: దేవునల్తాడలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, సర్పంచ్ వరదరాజు



కవిటి: కొజ్జీరియాలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



కాశీబుగ్గ: కోవిలివీధిలో వైద్య శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్

పీఎం మోదీ సంతకంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు

ఇచ్ఛాపురం రూరల్: కేంద్రస్థాయిలో ఇటీవల ఆన్‌లైన్లో జరిగిన 'సంపన్న భారతదేశం కోసం ఐదు ప్రతిజ్ఞలు' అనే అంశాలపై 'పరీక్షపై చర్చ' కార్యక్రమంలో ఎం.తోటూరు సత్యసాయి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభను కనబర్చారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతకంతో కూడిన సర్టిఫికెట్లను పాఠశాల కరస్పాండెంట్ సాహుకారి కృష్ణమూర్తి శనివారం విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లిమ్మాయి కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కృష్ణమూర్తి

మృతుల కుటుంబాలకు జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ

ఇచ్ఛాపురం రూరల్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన డొంకూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ గృహసారథి రమేష్ రౌళో, కార్యకర్త టి.మాధవరావు కుటుంబాలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ శనివారం పరామర్శించారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆమె వెంట ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ బుడ్డ మోహనాంగి, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, బుడ్డ కల్యాణ్, కీలు ఉమాశంకర్, రాంపత్ని చిట్టిబాబు, ఉప్పాడ రాజారెడ్డి, కారంగి మోహనరావు ఉన్నారు.



రమేష్ రౌళో కుమారుడిని ఎత్తుకొని కుటుంబ సభ్యుల్ని ఓదార్చుతున్న పిరియా విజయ

ఇష్టంతో చదవాలి

టెక్కలి: సాంకేతిక విద్యనభ్యసిస్తున్న విద్యార్థులంతా కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, రచయిత కె.వి.జి.బి.మురళీకృష్ణ సూచించారు. టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన ఇంజినీరింగ్ కోర్సు అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంజినీరింగ్‌లో చేరిన విద్యార్థులంతా ముందుగా భాషా, వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. నాలుగేళ్లు కష్టపడి చదివితే బంగారు భవిష్యత్‌కు చేరుకుంటారని వివరించారు. సాంకేతిక విద్యా విధానంలో మార్పులకు అనుగుణంగా అప్‌డేట్‌గా ఉండాలన్నారు. సదస్సులో కళాశాల కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డి.విష్ణుమూర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మురళీకృష్ణ

వైఎస్సార్‌సీపీ గూటికి చినంచల ఎంపీటీసీ సభ్యుడు!

కాశీబుగ్గ: పలాస మండలం చినంచల ఎంపీటీసీ సభ్యుడు బమ్మిడి దుర్యోధన వైఎస్సార్‌సీపీలో చేరేందుకు నిర్ణయించారు. దీంతో మంత్రి సీదిరి అప్పలరాజు చినంచలలోని దుర్యోధన ఇంటికి శనివారం వెళ్లి ఆయనతో మాట్లాడారు. గతంలో జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా దుర్యోధన పోటీ చేసి అధిక ఓట్లతో గెలిపొందారు. త్వరలో గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి అనుచరులతో కలిసి పార్టీలో చేరనున్నట్లు స్పష్టం చేశారు. సర్పంచ్ కంచరాన భాస్కరరావు, పార్టీ పంచాయతీ అధ్యక్షుడు పినకాన జోగారావు, ఎంపీపీ ఉంగ సాయిప్రవీణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల వెంకటరావు, మండల కోఆప్షన్ సభ్యుడు పాట్నూరు జోగారావు, వ్యవసాయ కమిటీ చైర్మన్ గొర్లె వేణుగోపాలరావు, సచివాలయ కన్వీనర్ దువ్వాడ రవికుమార్, వైస్ సర్పంచ్ పైడి నాగార్జున, మాజీ సర్పంచ్ అరియాపల్లి దేవానందం తదితరులు ఉన్నారు.



దుర్యోధనతో మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

రూ.3.40 కోట్లతో నగరంపల్లి అభివృద్ధి

వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లి పంచాయతీలో రూ.3.40 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేసుకున్నామని పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, సర్పంచ్ దువ్వాడ పద్మావతి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు బమ్మిడి మోహన్‌రావు అన్నారు. గ్రామ సచివాయంలో శనివారం పంచాయతీ కార్యదర్శి ఆర్.మధు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి సీదిరి అప్పలరాజు చొరవతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం అధికారి పి.అనందరావు మాట్లాడుతూ.. తడి,పొడి చెత్త సేకరించి తద్వారా సేంద్రియ ఎరువుల తయారీ చేసి లాభాసాటి పంటలను సాగు చేయవచ్చు అన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు శిష్టి నీలాచలం, గౌతం, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.



మాట్లాడుతున్న మధుకేశ్వరరావు

రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్‌కు 19 మంది ఎంపిక

కాశీబుగ్గ: రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలకు కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 19 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వై.చిన్నంనాయుడు తెలిపారు. హాకీ జట్టుకు అండర్–17 విభాగంలో ఏడుగురు, అండర్–14 విభాగంలో ఐదుగురు, అథ్లెటిక్స్‌లో ఎ.మేఘన, జశ్వంత్, జ్ఞానేశ్వరి, జి.సాయి, ప్రేమ్‌చరణ్ ఎంపికైనట్లు చెప్పారు. వీరిని పాఠశాలల్లో శనివారం అభినందించారు. కార్యక్రమంలో పీడీలు వై.కుసుమ హరినాథ్, తెలుకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి మంత్రి పరామర్శ



పరామర్శిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: రాజగోపాలపురం గ్రామానికి చెందిన రోణంకి రామారావు గుండెపోటుతో మరణించడంతో ఆయన కుటుంబాన్ని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శనివారం పరామర్శించారు. మృతుడు కుమార్తె గొర్లె పద్మావతి, కుమార్తె రోణంకి కరుణాకర్, అల్లుడు పలాస మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొర్లె వేణుగోపాలరావులను ఓదార్చారు. కార్యక్రమంలో పలాస ఎంపీపీ ఉంగ సాయిప్రవీణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల వెంకటరావు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి బడగల బళ్లయ్యానాయుడు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రజా ఆరోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, మండల ప్రత్యేకాధికారి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ తెలిపారు. అక్కుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కుపల్లిలో రూ.1.70 కోట్లతో నిర్మించిన ఆస్పత్రిని త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. సమావేశంలో వైద్యాధికారులు దువ్వాడ దివ్య, విజయ్ కుమార్ రెడ్డి, ఎంపీడిఓ ఈశ్వరమ్మ, పార్టీ నాయకులు తిర్రి లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఇచ్ఛాపురం రూరల్: పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి అన్నారు. శనివారం బూర్జపాడు పంచాయతీలో మూడున్నర లక్షల మండల పరిషత్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుడ్డ కళ్యాణ్, గ్రామ నాయుడు దున్న ఆనంద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉపాధి పనులు

ఇచ్ఛాపురం రూరల్: అర్హులందరికీ వంద రోజుల పనిదినాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. శనివారం మండపల్లి, శాసనాం, లొద్దపుట్టి, తేలుకుంచి పంచాయతీల్లో ఉపాధి గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, కారంగి త్రినాథ్‌రెడ్డి, సర్పంచ్‌లు పిట్ట శశిరేఖ, పాతిర్ల రాజశేఖరరెడ్డి, ఆశి సులోచన, చల్లా విజయలక్ష్మీ పాల్గొన్నారు.

సంక్షేమ సారథి సీఎం జగన్

కవిటి: పేదల సంక్షేమంలో కొత్త ఒరవడి సృష్టించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ రథసారధిగా నిలిచారని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో శనివారం డిగొనపపుట్టుగ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, సమన్వయకర్త సాయిరాజ్ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కడియాల ప్రకాష్, ఎన్ని అశోక్, పూడి నేతాజీ, ఎన్.బాబూరావు, వై.నీలయ్య, పి.దేవదాస్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్, పి.నీలాచలం, పి.లక్ష్మణరావు, పి.జయరావు, సత్యనారాయణ పాఢి, ఉప్పాడ రాజారెడ్డి, సర్పంచ్ రమాదేవి, ఎంపీటీసీ జగదీశ్వరి, స్థానిక నేతలు పాల్గొన్నారు.



పథకాల బుక్ లెట్ అందిస్తున్న నేతలు

నిరుపేదకు అండగా యువతరం

వజ్రపుకొత్తూరు: దిబ్బవానిపేట గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు పుక్కళ్ల శివాజీ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. నిరుపేద కావడంతో వైద్యం కోసం ఇబ్బంది పడుతున్నాడు. విషయం తెలుసుకున్న పూండికి చెందిన యువతరం సేవా సమితి సభ్యులు అండగా నిలిచారు. రూ.15 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని బాధితుడు తల్లికి శనివారం అందజేశారు. కార్యక్రమంలో యువతరం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చింత మురళి, ప్రతినిధులు గున్న వెంకటరమణ, అశోక్, కోనేటి దుర్గారావు, బి.లక్ష్మణరావు, ఎ.అశోక్, జి.సునీల్ ఉన్నారు.



సాయాన్ని అందజేస్తున్న సేవా సమితి ప్రతినిధులు

త్వరలో టిడ్కో ఇళ్ల పంపిణీ

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలోని ఏపీ టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు డిసెంబర్ మాసాంతానికి మంత్రి సీదిరి అప్పలరాజు చేతులమీదుగా అందజేస్తామని మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ అన్నారు. పలాస రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలాస–కాశీబుగ్గ జంట పట్టణాల్లోని 31 వార్డుల పరిధిలో 912 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్టు పేర్కొన్నారు. ఇప్పటికి 356 మందికి రిజిస్ట్రేషన్లు జరిగినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిటి మిషన్ మేనేజర్ పిన్నింటి మోహనరెడ్డి, సీవో స్వప్నకుమారి, డీఈఓ బోర విజయకుమార్ రెడ్డి, సీఎల్ఆర్పీలు పద్మావతి, సంధ్యాకుమారి, కవిత, ఆర్పీలు ఉన్నారు.



రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కమిషనర్ నాగేంద్రకుమార్

అర్హతే ప్రామాణికంగా పథకాలు

టెక్కలి: గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ పాలనలో ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. టెక్కలి మండలం భగవాన్‌పురం పంచాయతీలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అనంతరం జగనన్న శాశ్వత భూహక్కు రక్ష పథకం పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు బి.హరి, నాయకులు డాక్టర్ దువ్వాడ హైందవి, పి.సిమ్మన్న, జి.మోహన్‌రెడ్డి, ఎం.శంకర్, ఎ.రాహుల్, కె.సింహాచలం, పి.ఈశ్వరరావు, పి.నీలకంఠం, బి.రమేష్, వసంత్, పి.వైకుంఠరావు, నాయుడు, కె.రవి తదితరులు పాల్గొన్నారు.



జగనన్న శాశ్వత భూహక్కు రక్ష పథకం పత్రాలను పంపిణీ చేస్తున్న దువ్వాడ వాణి

సుపరిపాలనకు పట్టంకట్టండి

కవిటి: రాష్ట్రంలో ప్రతీ పల్లెలోనూ అట్టడుగునున్న పేదవాడికి సంక్షేమాన్ని అందించడంలో దళారీ వ్యవస్థ లేని సుపరిపాలన అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ పట్టం కట్టాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఆర్.భైరిపురంలో శనివారం రాత్రి పల్లెనిద్ర నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడి పథకాలపై అభిప్రాయాల్ని తెలుసుకున్నారు. గత ప్రభుత్వాలకు, సీఎం జగనన్న ప్రభుత్వానికి ఉన్న తేడాను గుర్తించాలని కోరారు. జగనన్నకు మనమంతా బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు.



పల్లెనిద్రలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ